

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్


హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 13 | డిసెంబర్ | 2025 | పేజీలు : 15




# సవాల్

## పంచాయతీ పరీక్ష



ముగిసిన రెండో విడత ప్రచారం

మెజార్టీ స్థానాలు గెలిపించుకోవాలని హస్తం పార్టీ వ్యూహాలు

పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్, ఎత్తులు

స్వయంగా రంగంలోకి దిగిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

ఎలాగైనా సరే గెలిచి తీరాలన్న ఆలోచనలో పోటీ దారులు

ఆర్థిక సహకారానికి వెనుకాడని పరిస్థితి

రసవత్తరంగా మారిన పోరు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 12, మేజర్ న్యూస్: అభ్యర్థుల హామీలతో మార్మోగిపోతుండగా ప్రచారం వాడి వేడిగా సాగుతుండగా రెండో విడత ఎన్నికలు జరిగే మండలాల్లోని గ్రామ పంచాయతీ ల్లో శుక్రవారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెర పడింది. మెజార్టీ స్థానాలు దక్కించుకునేందుకు స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రంగం లోకి దిగారు. ఎలాగైనా సరే గెలిచి తీరాలన్న ఆలోచనలో ఉన్న పోటీ దారులు శుక్రవారం రెండో విడత ప్రచారానికి తెర పడడంతో పోటీ చేస్తున్న అభ్యర్థులు తెర చాటు రాజకీయాలను మొదలు పెట్టారు. ఇక మూడో విడత ఎన్నికల ప్రచారానికి మిగతా 2లో..

## మేడారం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనుల

# వేగం పెంచాలి

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

త్వరితగతిన పూర్తి చేయాలి

అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రులు పొంగులేటి, సీతక్క

తాడ్వాయి డిసెంబర్ 12మేజర్ న్యూస్: సూర్య వచ్చే యేడాది జనవరి 28 నుంచి జరగబోయే మేడారం మహా జాతరకు వచ్చే భక్తులు అమ్మవార్ల గద్దెలను సునాయాసంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకునే విధంగా మాస్టర్ ప్లాన్ ఏర్పాట్ల అనుకూలంగా ఉండే విధంగా పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు . శుక్ర వారం ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను,దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను,జంపన్న వాగు వద్ద పనులను రాష్ట్ర మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నిర్మాణ పనులలో మిగతా 2లో..



## మాకే ఓటేశామని సేవాలాల్ జెండాపై

# ప్రమాణం చేయండి

మానుకోట ఎమ్మెల్యే సోదరుడి కుటుంబ నిర్వాకం

అయ్యప్ప స్వాముల పీఠంను ఖాళీ చేయాలని డిసిసి హుకుం

దేవాలయానికి తాళం వేసిన ఎమ్మెల్యే సోదరుడు

పోలీసుల రంగ ప్రవేశం తో సద్దుమణిగిన వివాదం

మా ఓటమికి డిసిసి అధ్యక్షురాలే కారణం: భూక్య దళ్ సింగ్ నాయక్

6లో

## పల్లెల్లో ప్రలోభాల

# పర్వం షురూ

ముగిసిన రెండో విడత ప్రచారం

ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు

ఓడి ఆస్తులు అమ్ముకోవద్దంటున్న నిపుణులు



4లో

## 71 మంది

# అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



6లో

# సవాల్

## పంచాయతీ పరీక్ష

మొదటి పేజీ తరువాయి..

గడువు ఉండగా అభ్యర్థులు వేగం పెంచారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సవాళ్లుగా మారాయి. ఇప్పటికే ఉమ్మ డి జిల్లా లో కాంగ్రెస్ హవా కొనసాగుతుండగా రెండో విడతలో కూడా ఆదే హవా కొనసాగాలని దృష్టి సారించడమే కాకుండా చివరి రోజు సైతం ప్రచారం లో హోరెత్తించారు. అంతేకాకుండా 80 శాతం పంచాయతీలో కాంగ్రెస్ మద్దతుదారులే గెలువాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలను ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అదిష్టానం ఆదేశాల మేరకు సర్వశక్తులొడుతున్నారు. మరో వైపు బీఆర్ ఎస్ కు సైతం ఈ ఎన్నికలు పరీక్ష పెట్టనున్నాయి. రెండో విడత బహిరంగ ప్రచారం ముగిసిన వెంటనే అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. మరో వైపు మూడవ విడత ఎన్నికలు జరగనున్న మండలాలో ప్రచారం జోరందుకుంది.

### జనరల్, బీసీ స్థానాల్లో ....

జనరల్ , బీసీ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉంది. ప్రచారం ముగియగానే అభ్యర్థులు తమ ప్రత్యర్థులు ఓటకు ఎంత ఇస్తున్నారో తెలుసుకుని అంతకంటే కొంత ఎక్కువ ఇచ్చేలా ప్రణాళికలు చేసుకుంటున్నారు. ఎలాగైనా గెలిచి తీరాలని డబ్బులు, మద్యంతో పాటు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒక్కో ఓటుకు ఇంత అని పెట్టుకుని తమ అనుచర, కుటుంబ సభ్యులతో పంచేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితా ఆధారంగా తమకు పడే ఓట్ల కోసం గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు పంపిణికి రంగం సిద్ధం చేశారు. డబ్బులు చేరవేయాలని అభ్యర్థులు చూస్తుంటే డబ్బులు ఎవరు పంచుతున్నారంటూ ఓటర్లు ఇప్పటికే ఆరా తీస్తున్నారు. జోవనోపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లిన ఓటర్లను ముందు నుంచే టచ్‌లో ఉన్న అభ్యర్థులు వారిని గ్రామాలకు రపిస్తున్నారు. వలస వెళ్లిన వారి ఓట్లు కీలకం కావడంతో వాటిని తమ ఖాతాలో వేసుకునేందుకు అభ్యర్థులు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. వారు గ్రామాలకు వచ్చేందుకు వాహన సదుపాయాలను కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా వచ్చి తమకు ఓటు వేసేందుకు ఫోన్ పే లేదా ఇతరత్రా అన్ లైన్ పేమెంట్ ద్వారా నగదు ముందస్తు గా ముట్ట చెప్పే ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మేడారం జాతరకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు



తాడ్వాయి డిసెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య: లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం కుంభమేళా జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి .మధుసూదన్ స్పష్టం చేసారు.శుక్రవారం ములుగు సర్కిల్ పరిధిలోని నార్లాపూర్ కొత్తగా నిర్మాణంలో ఉన్న 33/11 కెవి నార్లాపూర్ సబ్స్టేషన్ను ప్రత్యక్షంగా పరిశీలించి,పనుల పురోగతిని సమీక్షించారు.ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు.అనంతరం డైరెక్టర్ ఆపరేషన్ టి .మధుసూదన్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు . ఈ నెల 31వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నాణ్యతలో ఎలాంటి రాజీపడవద్దని,భక్తులకు సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.లక్షలాది భక్తులు వచ్చే ఈ జాతరలో ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని,జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అందువల్ల ప్రతి పని నాణ్యతతో, సమయానికి పూర్తిగా సన్నద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఈ ఆపరేషన్ కెలోత్ రాజు చౌహన్,ములుగు ఎస్ఈ ఆనందం,డి.ఈ ఆపరేషన్ పి నాగేశ్వర రావు,డి.ఈ కన్స్ట్రక్షన్ సదానందం, పురుషోత్తం,ఏడీఈ వేణుగోపాల్, సందీప్ పాటిల్,రాజేష్ అధికారులు పాల్గొన్నారు.

# మేడారం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనుల వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి..

ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఇప్పటికే భక్తుల రాక మొదలైనందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు మూడు షిఫ్టులో చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నం





దున వారికి ఎలాంటి ఇబ్బందులు రావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,పూజారులు, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను రికార్డులో పొందుపరచాలి

## జిల్లా ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి డిసిఓ వెంకటేశ్వర్లు

తొర్రూర్ డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ డివిజన్ పరిధిలో పెద్దవంగర తొర్రూర్ మండలాల పరిధిలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని, ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, వాటికి సంబంధించిన రసీదు కూడా జత చేయాలని, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్ సూచించారు. పెద్ద వంగర గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచి అభ్యర్థులకు ఎన్నికలు, ఖర్చులపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



ఎన్నికలకు సంబంధించిన ఖర్చు రూ.5 వేల లోపైతే నేరుగా నగదు ఇవ్వొచ్చని, అంతకు మించితే చెక్కు లేదా ఆర్టీజీఎస్ ద్వారా చెల్లించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన 45 రోజుల్లోగా మొత్తం లెక్కలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలకు మించి అధికంగా ఖర్చు చేసినా, తప్పుడు లెక్కలు చూపినా తగిన ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు, ఒక పంచాయితీలో అనుమతి తీసుకున్న వాహనంపై మరో పంచాయతీలో తిరిగితే దాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం సూచనల ప్రకారం తనిఖీల నిమిత్తం తెలిపిన తేదీల్లో అభ్యర్థులు విధిగా హాజరు కావాలని తెలిపారు, ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతులు తీసుకుని తీసుకోవాలని ప్రకటనల కు సంబంధించిన వ్యయాలను నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు,ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వేణుమాధవ్ , తాసిల్దార్ వినోద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సమర్ధవంతం గా చెత్త శాంపిల్ ల సేకరణ

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఎన్ఐయు ఏ చేపట్టిన చెత్త శాంపిల్ సేకరణ పరిశీలన

వరంగల్ టౌన్, డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: సమర్ధవంతం గా చెత్త సేకరణ చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఉన్నారు. శుక్రవారం వరంగల్ పరిధి పోతన నగర్ లో గల బయో మిథనైజేషన్ ప్లాంట్ తో పాటు ఎన్ ఐ యు ఏ వారు సేకరిస్తున్న చెత్త శాంపిల్స్ తీరు ను కమిషనర్ పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరం లోని వివిధ ప్రాంతాల్లో ఏ రకమైన చెత్త వస్తుందో అధ్యయనం నిర్వహించి నివేదిక ఇవ్వడానికి వీలుగా





ఎన్ ఐ యు ఏ వారు నగరం లోని వివిధ ప్రాంతాల నుండి చెత్త శాంపిల్స్ ను సేకరించి ఆ ప్రాంతం నుండి ప్లాస్టిక్, కాగితం, ఆహార పదార్థాలు తదితర వ్యర్థాలను సేకరించి అందులో గల రసాయనాలను గుర్తించి ఆ ప్రాంతం లో ఏ రకమైన చెత్త వ్యర్థాలు వస్తున్నాయో గుర్తించడం వల్ల భవిష్యత్తులో ఆ ఏరియా లో ఎలాంటి ప్లాంట్ లు ఏర్పాటు చేయడానికి అనుకూలమో రిపోర్ట్ అందజేస్తారని తెలిపారు. ఇందులో భాగం గా కేటగిరైజేషన్ సెగ్రిగేషన్ శాంపిల్ కలెక్షన్ అంశాల పై దృష్టి సారించి గుర్తింపు చేపడతారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ను ప్రతి సంవత్సరం చేపట్టడం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కమిషనర్ అన్నారు. కార్యక్రమం లో సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను, నరేందర్ తో సానిటరీ ఇన్స్పెక్టర్ లు మధు రాజు తదితరులు పాల్గొన్నారు

# రేంజ్ ఆఫీసర్లను కలిసిన జిల్లా సామీల్ అసోసియేషన్ సభ్యులు

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,డిసెంబర్ 12,మేజర్ న్యూస్ (సూర్య): సామిల్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఇటీవల నియామకం ఐయ్యింది. నూతన కమిటీ ఆధ్వర్యం లోమహబూబాబాద్ రేంజ్ ఆఫీసర్, జోస్న,తొర్రూర్






రేంజ్ ఆఫీసర్ విజయ లక్ష్మి నీ మహబూబాబాద్ జిల్లా సామిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేవేంద్రాచరీ,లింగోజు ప్రవీణ్ కుమార్,కోటేష్ లు,మర్యాద పూర్వకంగా కలిసారు. వారి వెంట అరుణ్ కుమార్, చక్రధరచారీ, చైతన్య, చంద్రమౌలి కమిటి సభ్యులు ఉన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్ష కేంద్రం

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జడ్పీఎస్ఎస్ వెంకటాపురం పాఠశాల యందు శనివారం నాడు జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్ష నిర్వహించబడును. ఈ పరీక్షా కేంద్రమునకు వెంకటాపురం వాజేడు మండలాల విద్యార్థులు హాజరవుతున్నారు ఈ పరీక్షకు ఇంగ్లీష్ మీడియం నందు 61 మంది తెలుగు మీడియం నందు 46 మంది విద్యార్థులు, మొత్తం 107 మంది విద్యార్థులు హాజరుతున్నారు ఈ పరీక్ష ఉదయం 10.45 నుండి మధ్యాహ్నం 01.30 నిమిషాల వరకు జరుగును పరీక్షకి అన్ని రకాల ఏర్పాట్లు చేయనైనిది. విద్యార్థులు సౌకర్యార్థం బెంచీలు నీటి సదుపాయం వైద్య సదుపాయం పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయనున్నది. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్ బి శ్రీనివాస్ బి ఎల్ ఓ. జి వి విసత్యనారాయణ ఎం ఈవో సి ఎల్ ఓ, పరంధామయ్య జేవన్ వీ ఎస్ టి.



ఖమ్మం నుండి హాజరవుతున్నారు.



# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



ములుగు ప్రతినిధి, డిసెంబర్ 12,మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్కుమార్ సమక్షంగా మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కొనసాగింది. ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబందించిన ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోల కేటాయింపును ర్యాండమైజేషన్ ద్వారా చేపట్టారు. నామినేషన్ ఉపసంహరణ నాటికి ఏకగ్రీవంగా ఎంపికైన స్థానాలకు పోలింగ్ అవసరం లేకపోవడంతో అవి ఈ ప్రక్రియ నుండి మినహాయించ బడ్డాయి. స్థానికతను నివారించే విధంగా, పూర్తిగా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేయడంతో పాటు, రెండవ విడతలో నిర్వహించబోయే 462 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వ్గా ఉంచి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 14నషైన్ స్కాలర్షిప్ టెస్ట్

### కళాశాలల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్





హన్మకొండ, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : హన్మకొండ బాల సముద్రం షైన్ జూనియర్ కళా శాలలో ఈనెల 14 వ తేదీ ఆది వారం ఉదయం 10 గంటల నుం డి 11-30 నిమిషాల వరకు షైన్ స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాలల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భం గా మూగుల కు మార్ యాదవ్ మాట్లాడుతూ షైన్ కళా శాలల ప్రారంభము నుండే ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఐ.ఐ.టి , నీట్ వంటి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు అందిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థగా పేరొందిందని తెలిపారు. రాబోవు విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి చదువుతున్న విద్యార్థులం దరికీ ,షైన్ కళాశాలలు నిర్వహించబోవు స్కాలర్షిప్ టెస్ట్ లో పాల్గొని, వారి ప్రతిభను చూపించి, ఇంటర్ కాలేజి ఫీజులో రాయితీ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. టెస్లో 100 మార్కులకు గాను 96 నుండి 100 మార్కులు సాధించిన విద్యా ర్థులకు 100 శాతం, 91 నుండి 95 మార్కులు సాధించిన విద్యార్థులకు శాతం, 86-90 మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం, 81 నుండి 85 మార్కులు సాధించిన విద్యార్థులకు 25 శాతం ట్యూషన్ ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని పేర్కొన్నారు. కార్యక్రమములో కళాశాలల డైరెక్టర్లు మూగుల రమ, ఎ. కవిత, మూగుల రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్, ప్రశాంత్ , అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను సన్మానించిన మంత్రి



తాడ్వాయి డిసెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని స్థానిక ఎన్నికల్లో సర్పంచులు గా గెలుపొందిన వారిని రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచిగా విజయం సాధించిన మండలం లోనీ మేడారం నుండి పీరీల భారతి - వెంకన్న,కాల్వపల్లి కొరగట్ల సమ్మక్క ,నార్లాపూర్ తోలెం కృష్ణ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వార్డు మెంబర్ సభ్యులను కూడ శాలువతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,మండల నాయకులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 12 మేజర్ న్యూస్: 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్ని కలు నిర్వహణకు పటిష్టమై న ఏర్పాట్లు చేయాలని జి ల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలి పారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి 2వ దశ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహణకు 13వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ,14వ తేదీన పోలింగ్, ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై రెవెన్యూ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని.పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు.రెండవ విడత పోలింగ్ జరిగే మండలాల అధికారులు, సిబ్బందితో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటి కపుడు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉన్న మండలాల్లో గ్రామాల వారిగా 3 భాగాలుగా విభజించి ఇంచార్జీలను నియమించాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ లేని చోట మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రలోభాల పర్వం షురూ

### ముగిసిన రెండో విడత ప్రచారం

### ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు

### ఓడి ఆస్తులు అమ్ముకోవద్దంటున్న నిపుణులు



ములుగు, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : పల్లె పోరులో ప్రలోబాల జోరు కొనసాగుతోంది. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ముగియగా గెలుపు గుర్రాలు జోరుగా ఉండగా ఓడిన అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ఆస్తులు అమ్ముకొని, అప్పులు చేసి మరీ బరిలో నిలువగా ఓడిపోయామనే బాధలో నిట్టూరుస్తున్నారు. అయితే రెండో విడత ప్రచారానికి శుక్రవారంతో తెరపడగా ప్రలోబాలకు తెరలేపారు. కుల, ప్రజా సంఘాల నాయకులు, పెద్దమనుషులను మచ్చిక చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఒక్కో పార్టీలో ఇద్దరు, ముగ్గురు బరిలో ఉండాల్సిన వారు అసంతృప్తిగా విత్ డ్రా చేసుకున్నా వారు ఇతరులకు పావులుగా మారుతారేమోనని దిబేలుమంటున్నారు.

### 14న రెండోదశ పోలింగ్..

ములుగు జిల్లాలో మొదటి విడత పోలింగ్ ముగియగా ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో ఈనెల 11న పోలింగ్ జరిగింది. అందులో కాంగ్రెస్ పార్టీ 33, బీఆర్ఎస్ 12, ఇండిపెండెంట్లు 3 చొప్పున గెలుపొందారు. ఏటూరు నాగారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్బాబు కాంగ్రెస్ పై 3230ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే రెండో దశ పోలింగ్ఈనెల 14న జరుగనుండగా శుక్రవారం సాయంత్రం 5గంటలతో ప్రచారానికి తెరపడింది. దీంతో బరిలోనిలిచిన అభ్యర్థులు బేరసారాలకు దిగారు. రెండో విడత పోలింగ్ లో ములుగు జిల్లాలో మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాలు ఉన్నాయి. మొత్తం 52జీపీల్లో 15 సర్పంచ్ అభ్యర్థులు, 462 వార్డు స్థానాల్లో 147మంది ఏకగ్రీవం కాగా మిగిలిన స్థానాలకు ఎన్నికలుజరుగనున్నాయి.

### మందు.. మాంసం.. మద్యం.. ?

ఖర్చెంతైనా గెలవాల్సిందేనని అభ్యర్థులు పోటాపోటీగా పంపిణీలు ప్రారంభిచినట్లు తెలుస్తోంది. ఎన్నికల ముందురోజే ప్రలోభాల పర్వం మోతమోగనుంది. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా బరిలో దిగిన అభ్యర్థుల దృష్టి పూర్తిగా ఓటర్లపైనే కేంద్రీకృతమవగా, ప్రలోభాల రాజకీయం పల్లెల్లో హద్దులు చెరిపేస్తోంది. ఎంత ఖ్చనా పర్లేదు ఏమైనా గెలవాల్సిందే అన్న పట్టుదలతో అభ్యర్థులు ఉదయం నుంచి రాత్రి వరకూ నిరంతర పోరాటం చేస్తున్నారు. మైకులు మూగబోయాయి కానీ తెర వెనుక సైలెంట్ క్యాంపెయిన్ మాత్రం మరింత ఉధృతమైంది. ఉదయం టీ-టిఫిన్లతో ప్రారంభమైన ప్రచార రౌండ్లు మధ్యాహ్నం ఇంటింటికీ పర్యటనలుగా మారి, సాయంత్రానికి బిర్యానీలు, మాంసాహార విందులు, రాత్రివేళ మద్యం ప్యాకెట్ల పంపిణీ వరకూ సాగాయి. కొందరిని వాహనాల్లో ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక దావత్లతో పలకరించడం, మరికొందరి ఇళ్ల వద్ద రహస్య ఒప్పందాలు కుదరడం, ఇంకొందరిని చిన్నపాటి కవర్లతో ప్రభావితం చేయడం వంటి సంఘటనలు పల్లెల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. చదువుకున్న యువత, మహిళా ఓటర్లు మాత్రం ప్రలోభాలకు లొంగకుండా ఊరి అభివృద్ధి, పారదర్శకతను ప్రాధాన్యంగా చూస్తూ సరికొత్త రాజకీయ అవగాహనతో ముందుకు వస్తుండటం అభ్యర్థులకు కొత్త సవాలుగా మారింది. కొండంత ప్రచారం, ఖర్చు, పెద్ద ఎత్తున హడావిడి మధ్య ఎవరి లెక్కలు ఏమేరకు ఫలిస్తాయో ఫలితాల వరకు వేచిచూడాల్సిందే. అయితే భారీ ఖర్చులకు పోయి ఓడి ఆస్తులు అమ్ముకొని కుటుంబాలను చిద్రం చేసుకోవద్దని, ప్రజాస్వామ్య యుతంగా మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# జిల్లా కలెక్టర్ కి జల్ ప్రహరీ సమ్మాన్ పురస్కారం

### రెండు తెలుగు రాష్ట్రాల నుండి జనగామ జిల్లా కలెక్టర్ కు దక్కిన పురస్కారం

### భాగస్వామ్యం అయిన అధికారులకు కలెక్టర్ అభినందనలు




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: ఒక మంచి పనిని ప్రారంభం చేస్తే దాని తాలుకు ప్రయోజనం భవిష్యత్ తరాలకు అందుతుంది అని ఎన్నో కార్యక్రమాల ద్వారా అందరరం చూసే ఉంటాం. ప్రయోజనం ఒక్కటే కాదు అవార్డు లు, పురస్కారాలు కూడా అదే స్థాయి లో ఉంటాయి అని మళ్ళీ మళ్ళీ నిరూపణ అయ్యింది . వివరాలకు వెళ్తేభూ గర్భ జల సంరక్షణ,పర్యావరణ పరిరక్షణలో కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ఇచ్చే జల్ ప్రహరీ సమ్మాన ప్రతిష్టాత్మక పురస్కారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కి దక్కింది రెండు తెలుగు రాష్ట్రాలలో కేవలం జనగామ జిల్లా కలెక్టర్ కి దక్కడం తో వివిధ శాఖల అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ వంటి సంస్థలు నిర్వహించే ఈ కార్యక్రమం లో భాగం గానీటి సంరక్షణ, పునరుద్ధరణ, నీటి వనరుల పరిరక్షణ, నీటి సంరక్షణ ప్రాజెక్టులు, వినూత్న పద్ధతులను పాటిస్తూ అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించి, ప్రోత్సహిస్తారు.ఇందులో భాగం గా న్యూ ఢిల్లీ లోని మహారాష్ట్ర సదన్ లో జరిగిన 6 వ జల్ ప్రహరీ సమ్మాన్ కార్యక్రమం లో జల శక్తి కేంద్ర మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా ఈ ఏడాది 22 మంది పురుషులు, 11 మంది మహిళలకు పురస్కార ప్రధానం జరిగింది.బిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కూడా ఈ పురస్కార కార్యక్రమానికి హాజరు కావలిసి ఉన్నప్పటికీ జిల్లా లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలు అవుతున్న నేపథ్యంలో కలెక్టర్ పురస్కారం అందుకునేందుకు వెళ్లలేకపోయారు. భూ గర్భ జలాలు తక్కువ ఉండే జనగామ జిల్లా లో 2024-2025 ఆర్థిక సంవత్సరం గాను నీటి సంరక్షణలో పనులలో భాగంగా గ్రామీణ అభివృద్ధి , పంచాయతీ శాఖ , అగ్రికల్చర్, ఫారెస్ట్, ఇరిగేషన్, ఉద్యనవన, తదితర శాఖ లను సమన్వయ పరిచి చెక్ డ్యామ్ లు , చిన్న కుంటలు, గుట్టల ప్రాంతాలలో తవ్వే ఖాన్ టూర్ కందకాలు, ప్రభుత్వ భవనాల నుండి పడ్డ వర్షపు నీటిని సంరక్షణ చేసేందుకు పనులు , ఈజీఎస్ ద్వారా ప్రతీ ఇంటికి ఒక సోక్ పిట్ లు, వాటర్ షెడ్ కార్యక్రమ ద్వారా గల్లీ ప్లగ్గింగ్, ఫామ్ పాండ్లు, ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యం తో వన మహోత్సవం లో భాగం గా ప్రతీ జీపీ లో 283 నర్సరీ ల ఏర్పాటు చేసి, ప్రతీ సంవత్సరం 25 లక్షల మొక్కలను నాటే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సుమారుగా 2024-2025 ఆర్థిక సంవత్సరం కి గాను ఒక లక్ష పై చిలుకు నీటి సంరక్షణ పనులను పూర్తి చేయడం జరిగిందని, 2025-2026 ఆర్థిక సంవత్సరం కి గాను మన జిల్లా మన నీరు లో భాగం గా 2 లక్షలకు పైగా భూగర్భ జల సంరక్షణకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని జల్ శక్తి శాఖ వారికి నివేదిక ను అందించి కలెక్టర్ వివరించారు డిస్ట్రిక్ట్ గ్రౌండ్ వాటర్ అసెస్మెంట్ రిపోర్ట్ ఆధారం గా జిల్లా లో భూగర్భ జలాలు పెరిగినట్లు కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ గుర్తించడం కూడా ఈ పురస్కారానికి దోహద పడింది.

# ప్రశాంతంగా మొదటి విడత ఎన్నిక

### రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### టీమ్ వర్క్ తో ఎన్నికలు విజయవంతం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య : వివిధ శాఖల అధికారుల టీమ్ వర్క్ తోమొదటి విడత ఎన్నికలు విజయవంతంగా ముగిసిందనిఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలని ₹జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ,తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ, మూడవ విడతపోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబందించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు. వార్డ్, సర్పంచ్ ఎన్నిక కు సంబందించిన బ్యాలట్ పేపర్ రెండిటిని ఓటర్లు బ్యాలట్ బాక్స్ లో వేయాలని , అలాగే రెండింటి మీద స్వస్తిక్ గుర్తును ఇంక్ తో పూర్తి గా అంటించి ఓటర్లు పెట్టాలన్నారు ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్ల కు తెలియజేయాలన్నారు పోలింగ్ అయిపోగానే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని, వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించుకోవాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారు. తహసీల్దార్,ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు

# సర్పంచ్ అభ్యర్థి డి రమ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి రమ్య

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో వి ఆర్ కె పురం గ్రామపంచాయతీలో ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రసారం బిఆర్ఎస్ పార్టీకి



గత ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు గ్రామ పంచాయతీని ఎంతో డెవలప్ చేసి 80% సిసి రోడ్లు 20% కంకర రోడ్లు వేసుకొని స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి తట్టడం మట్టి కూడా పోయినటువంటి రోడ్లను కూడా వేసుకోవడం జరిగింది ఈరోజు గ్రామ అభివృద్ధి చేసుకున్నాము బిఆర్ఎస్ పార్టీ తరపున అవకాశం ఉన్నంతవరకు అంతకుముందు పంచాయతీలో రోడ్ల పరిస్థితులు ఎలా ఉన్నాయో మీకు తెలుసు ఆ తర్వాత ఎలా అభివృద్ధి పథంలో తయారు చేసాము చూశారు దాని దృష్టిలో పెట్టుకొని మునుముందు కూడా అభివృద్ధి చేసే బాధ్యత





మేము తీసుకుంటామని నాయకులు హామీ ఇవ్వడం జరిగింది సర్పంచ్



అభ్యర్థి డి రమ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించండి అభివృద్ధి చేయించుకోండి అనే విధానంతో ముందుకు వెళ్తున్న బిఆర్ఎస్ ఈ ప్రచారంలో డర్ర దామోదర్ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముమ్మరంగా పాల్గొన్నారు.



### ప్రత్యేక పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 12 మేజర్ న్యూస్: జిల్లాలో ఇంజినీరింగ్ పనుల పర్యవేక్షణను సులభతరం చేసి పారదర్శకతను పెంచే దిశగా ప్రత్యేక పోర్టల్ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పంచాయతి రాజ్, ఆర్డబ్ల్యుఎస్ తదితర శాఖలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ శాఖలకు ఏ పథకం కింద ఎంత నిధులు కేటాయించబడ్డాయిఏ పనులు చేపట్టారు, వాటి పురోగతి ఎంత, పూర్తి చేయాల్సిన గడువు, ప్రారంభం కాని పనులు, కాంట్రాక్టర్ల సమస్యలు, స్థల సంబంధిత ఇబ్బందులు వంటి అన్ని అంశాలను ఒకే వేదికలో సమగ్రంగా పొందుపరుస్తూ పోర్టల్ రూపొందించామని తెలిపారు. పోర్టల్ను పరిశీలించి ఈ ఈలు మూడు రోజుల్లో ఫీడ్బ్యాక్ ఇవ్వాలని, ఇచ్చిన సూచనల ఆధారంగా పోర్టల్ కు తుదిరూపం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ పోర్టల్ వల్ల పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంజినీరింగ్ శాఖకు ప్రత్యేక ఐడీ కేటాయించి పోర్టల్లో లాగిన్ అయ్యే సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సలహాలు, సూచనల ఆధారంగా పోర్టల్ను మెరుగుపరిచి తుది వెర్షన్ విడుదల చేస్తామని, అనంతరం అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పనుల వివరాలు, కేటాయించిన నిధులు, పురోగతి వంటి వివరాలను పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్, తిరుపతి రావు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ , పంచాయతి రాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ శ్వేతా, జాతీయ రహదారుల డీఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ , డిసెంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారాన్ని సకాలంలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్ని అత్యాచార కేసులు నమోదయ్యాయని, ఛార్జిషీట్ చేయడానికి ఎన్నిరోజులు పడుతుంది, ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి, బాధితులకు పరిహారం చెల్లింపు, తదితర అంశాలను గురించి జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపులో ఆలస్యం జరగకుండా చూడాలన్నారు. ప్రతి రెండు నెలలకోసారి కమిటీ సమావేశం కావాలని, ఆ సమావేశంలో చర్చించే అంశాలను ముందస్తుగా తెలియజేయాలన్నారు. అత్యాచార ఘటనలు జరగకుండా అవగాహన కార్యక్రమాలను అధికారులు నిర్వహించాలన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమకళా, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సంజీవ రావు, ఇంచార్జీ డిసీపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఈవో సింధురాణి, డివిఆక్ట్ కౌన్సిలర్ పావని, భరోసా ఎస్సై కె .శ్రీలత, పీఎంహెచ్ఎన్ డాక్టర్ రూబీనా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందిర, శైలజ, మరియు మానస, స్వర్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మాకే ఓటేశామని సేవాలాల్ జెండాపై ప్రమాణం చేయండి



మహబూబాబాద్, డిసెంబర్ 12మేజర్ న్యూస్ (సూర్య):గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ బలపరిచిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్న భార్య భూక్యా కౌసల్య పై స్వాతంత్ర అభ్యర్థి ఇస్లావత్ సుజాత బాలాజీ గెలుపొందడంతో ఆగ్రహించిన డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమామురళినాయక్ భావ దళ్ సింగ్,అతని కుటుంబం సభ్యులు సొమ్లాతండ గ్రామంలోని ప్రజలను తమకే ఓటేశామని సేవాలాల్ జెండాపై ప్రమాణం చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రమాణం చేయకుంటే తాము ఇచ్చిన పైకం తిరిగి ఇవ్వాలని గ్రామంలో గలాట సృష్టించారు. గ్రామంలో తామే గుడి,వాటర్ ట్యాంక్ కట్టించామని గుడిలో అయ్యప్ప స్వాములు పీఠం ఉంటే వెంటనే ఖాళీ చేయాలన్నారని స్వాములు ఆరోపించారు.అంతేకాకుండా ఆ గుడికి స్వయంగా తాళం కూడా వేశారు.ఎమ్మెల్యే, డిసీసీ మావారే కదా అనే అధికారంతో సోమ్లాతండ గ్రామ ప్రజలపై ఆ కుటుంబం, కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్య లకు పూనుకుంటున్నారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ

**మానుకోట ఎమ్మెల్యే సోదరుడి కుటుంబ నిర్వాకం**

**అయ్యప్ప స్వాముల పీఠంను ఖాళీ చేయాలని డిసిసి హుకుం**

**దేవాలయానికి తాళం వేసిన ఎమ్మెల్యే సోదరుడు**

**పోలీసుల రంగ ప్రవేశం తో సద్దుమణిగిన వివాదం**

**మా ఓటమికి డిసిసి అధ్యక్షురాలే కారణం**

**భూక్య దళ్ సింగ్ నాయక్**



ఓటర్లను ప్రోలోభ పెట్టేందుకు డబ్బు లు పంచడం నేరమైన ప్పటికీ, ఓడిపోయామని కోపం తో ఓటర్లను ప్రమాణాలు చేయించడం, ఆ గ్రామానికి రావలసిన వాటర్ సౌకర్యాలు నిలిపివేయడం, గుడికి తాళం వేయడం గమనార్హం.

**పోలీసుల రంగం ప్రవేశంతో వివాదం సద్దుమణిగింది...**

సోమ్లాతండ గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి భూక్య కౌసల్య దళ్ సింగ్ పై స్వతంత్ర అభ్యర్థి ఇస్లావత్ సుజాత విజయం సాధించడంతో మనస్థాపానికి గురై గ్రామంలో అలజడి సృష్టించిన దళ్ సింగ్ కుటుంబం పై గ్రామస్తులు తిరుగుబాటు చేయడంతో ఆ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సోమ్లా తండాలో ఎమ్మెల్యే సోదరుడి కుటుంబం చేస్తున్న ఘర్షణ పై సమాచారం అందుకున్న



పోలీసులు అక్కడికి చేరుకొని గ్రామస్తులను సముదాయించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

### మా ఓటమికి కారణం డిసిసి అధ్యక్షురాలే..

సోమల తండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా భూక్య కౌసల్య దళ్ సింగ్ నాయక్ పోటీలో ఉన్నామని, కానీ మాకు ఎన్నికల ప్రచారంలో గాని, మరి ఏ విషయంలోనైనా స్థానిక శాసనసభ్యులు మురళి నాయక్,అతని భార్య డిసిసి అధ్యక్షురాలు ఉమా సహకరించలేదని మురళి నాయక్ సోదరుడు దళ్ సింగ్ ఆరోపించారు.తమకు సహకరించకుండా తమ ప్రత్యర్థికి పరోక్షంగా,ఆర్థికంగా కూడా సహకరించారని దళ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.తన కుటుంబ సభ్యులే, తమ ఓటమికి కారణమయ్యారని ఆవేదన చెందారు.ఈ విషయమై రాష్ట్ర టిపిసిసికి ఫిర్యాదు చేయనున్నట్లు దళ్ సింగ్ తెలిపారు.తాము ఓడిపోయామని సమాచారం తెలిసిన డిసిసి అధ్యక్షురాలు ఆమె నివాసంలో వికృత ఆనందం పొందారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థలు ఎన్నికలు ఒకే పార్టీలో, ఒకే కుటుంబంలో బంధాలను వేరు చేస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన

# అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం కామారెడ్డిపల్లి, వెల్లంపల్లి, పోచారం, అలియాబాద్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ వార్డుల వారిగా నియమించిన ఇంచార్జులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటరుని కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను వివరించాలని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ చేసిన అభివృద్ధికి ప్రజలకు గుర్తు చేయాలన్నారు. గత రెండేళ్లలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సాదారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడ అమలుచేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకోసం వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటువేయకుంటే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆపేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని




అన్నారు. వారి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని ప్రజలకు అండగా ఎల్లప్పుడూ బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్దిచెప్పాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్: గురువారం జరిగిన మొదటి విడతఎన్నికల విధులకు గైర్హాజరైన 71 మంది అంగన్వాడీ, ఎస్జిటి ఇతర ఉపాధ్యాయులు, అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికల విధులకు 71 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటికి హాజరు కాని 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇస్తూ రెండవ విడత ఎన్నికల విధులను కేటాయించిన సంబంధిత ఎంపీడీఓ దగ్గరికి నేడు వెళ్లి రిపోర్ట్ చేయడం తో పాటు సంజాయిషీ రిపోర్ట్ ను ఎంపీడీఓ ద్వారా తమకి పంపించాలని ఆదేశించారు.

## ఆడియో సిడి ఆవిష్కరణ




గీసుగొండ డిసెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య)మండలంలోని గొర్రెకుంట కు చెందిన పాలకుర్తి శ్రీనివాస్ సొంతంగా రచించిన మా ఆలయం అనే ఆడియో సిడి ఆవిష్కరణ కట్టమల్లన్న ఆలయం వద్ద జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్,కిరణ్ గౌడ్,రామ్మోహన్ గౌడ్,విక్కి గౌడ్,శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధానం పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ - డాక్టర్ సత్య శారద

### హరిత పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్




గీసుగొండ డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): డిసెంబర్ రెండవ విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గీసుకొండ,సంగెం,దుగ్గొండి మండలాల్లో డిసెంబర్ 14 ఆదివారం జరుగనున్న పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం గీసుకొండ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అలాగే హరిత పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సిబ్బంది రాకపోకలు సజావుగా సాగడానికి అవసరమైన క్యూలైన్లు, సహాయ కేంద్రాలు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని ఆమె ఆదేశించారు.పోలింగ్ మెటీరియల్ పంపిణీ పూర్తిగా సమయానుసారంగా, జాగ్రత్త చర్యలతో పాటు పోలింగ్ విధానం పారదర్శకంగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని



సంబంధిత అధికారులను ఆదేశించారు.మండలానికి రెండు పోలింగ్ హరిత పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా గీసుకొండ మండలంలో హరిత పోలింగ్ కేంద్ర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పరిశీలించిన హరిత పోలింగ్ స్టేషన్ వద్ద పర్యావరణహిత చర్యల అమలు,శుభ్రత,తాగునీటి సౌకర్యం,మహిళలు,వృద్ధులు,వికలాంగులకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. బూత్ సమీపంలో చెట్లు, మొక్కలు, గ్రీన్ థీమ్ అమలు ప్రసంసనీయమైనప్పటికీ, ఓటర్ల సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పోలింగ్ కౌంటింగ్ ఒకే రోజు నిర్వహించుటకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విద్యుత్, ఇంటర్నెట్, భద్రత వంటి అంశాలను ముందుగానే ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్,గీసుకొండ ఎంపిడిఓ కృష్ణవేణి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఏటూరునాగారం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాం



### అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం

### అధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం,డిసెంబర్ 12, మేజర్ న్యూ సూర్య:స్థానిక ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించిన ఏటూరునాగారం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటామని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు అన్నారు. గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన ప్రత్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ పై 3,178 ఓట్ల అధిక మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గెలుపొందిన విషయం విధితమే. శుక్రవారం పలువురు నాయకులు గ్రామ ప్రజలు నూతన సర్పంచులు కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించిన



ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ,గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సదస్సుకు నగర మేయర్

### ఈనెల 13,14 తేదీ లలో సూరత్ లో 116 వ కార్యనిర్వాహక సమావేశం



వరంగల్ టౌన్, డిసెంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 13,14 తేదీల్లో గుజరాత్ రాష్ట్రం సూరత్ పరిధి లోగల అడాజన్ లో నిర్వహించనున్న 116 వ కార్యనిర్వాహక సమావేశం లో నగర మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ తరపున ప్రాతినిధ్యం వహించడానికి శుక్రవారం నగరం నుండి బయలు దేరి వెళ్ళారు. సదస్సు నిర్వహణ లో భాగం గా సమావేశ ప్రారంభోత్సవంలో కౌన్సిల్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి సూరత్ (గుజరాత్) మేయర్ దక్షేష్ మవానీ అధ్యక్షత వహించనున్నారు.

## తాడిచెర్ల ఓసీపీలో రక్షణ పక్షోత్సవాలు




మల్హర్ డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా తాడిచర్ల ఓసిపిని శుక్రవారం సేఫ్టీ కమిటీ కన్వీనర్, సభ్యులు సందర్శించారు. మైన్ లోని అన్ని విభాగాలని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మైన్ లో కచ్చితమైన రక్షణ చర్యలు పాటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మైన్ లో తీసుకునే రక్షణ చర్యల పైనే మైన్ భవితవ్యం ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటరమణ, మైన్ ఏజెంట్ జీవకుమార్, సభ్యులు జాకీర్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ప్రకాష్, జెన్కో జిఎం మోహన్రావు, వైస్ ప్రెసిడెంట్లు శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి, కేఎస్ఎన్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

### ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి మీ వెంటే

### మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : వెంకటాపూర్ మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుగుణ స్వామి ప్రచారంలో దూసు కెళ్తున్నారు. ప్రచారానికి రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, డిసిసి అధ్యక్షుడు



పైడాకుల అశోక్ లు ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ: వెంకటాపూర్ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని తద్వారా మహిళలకు యువతకు పేదలకు అన్ని వర్గాల వారికి అభివృద్ధి పథకాలు అందేలా తగిన కృషి చేస్తామని, విద్యా, వైద్యరంగంలో క్రీడలలో, వెంకటాపూర్ మండల కేంద్రానికి అవసరమైన రీతిలో అన్ని రకాల అభివృద్ధి పథకాలను అందజేసి జిల్లాలోనే మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క మండల ప్రజలతో అన్నారు. డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్: వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుగుణ స్వామి కత్తెర గుర్తుకు ఓటేసి భారీ



మెజారి టీతో గెలిపించాలని కోరారు. వెంకటాపూర్ మండలాన్ని మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసేందుకు ప్రజలు సానుకూలంగా ఆలోచించి సరైన నిర్ణయాన్ని తీసుకుని సుగుణ స్వామి ని గెలిపించి ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు, మండల నాయకులు, ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నల్లబెల్లి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యాన్ని సందర్శించి ఈ నెల 14న జరుగనున్న రెండవ విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ విడతలో నాలుగు మండలాల్లో నిర్వహించనున్న పోలింగ్కు సంబంధించి పోలింగ్ సామగ్రి, లాజిస్టిక్స్, సిబ్బంది కేటాయింపు, భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ఎటువంటి అంతరాయం లేకుండా ఎన్నికలు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గ దర్శకాల మేరకు ప్రతి ప్రక్రియను ఖచ్చితంగా పాటిం చాలని ఆదేశించారు. అనంతరం దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న హరిత పర్యావరణహిత పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కూడా జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పర్యావరణ హిత చర్యలు, శుభ్రత, తాగునీటి సదుపాయాలు, సౌకర్యవంతమైన వ్యవస్థలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీఓ ఉమారాణి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.



## 14 వ తేదీన పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం ఒంటి గంట వరకే

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతి నిధి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 14 వ తేదీన పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు – నిశ్శబ్ద కాలం అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రెండవ విడత జనగామ, నర్మేట్ట, తరీగొప్పుల, బచ్చన్నపేట మండలంలో జరిగే ఎన్నికల సందర్భంగా ఈ నెల 14 వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి14 వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు.సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 – సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ధాన్యం రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,డిసెంబర్ 12,మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటి వరకు సహకార ( 172) ఐకెపి (74) గిరిజన కార్పొరేషన్ (13) మెప్మా (1) మొత్తం (260) కేంద్రాల ద్వారా 93 వేల 67 టన్నుల ధాన్యం కొనుగోలను చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంట వెంటనే వారి వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు. కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా కేంద్రం నుండి నిత్యం ఉదయం సాయంత్రం పర్యవేక్షణ ద్వారా సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మా, స్థానిక తహసీల్దారులు, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షణ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఇలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతున్నారు.

# అండర్ 19 మహిళా వన్డే క్రికెట్ జట్టుకు గంగారం వాసి ఎంపిక

## వివిధ రంగాలలో రాణిస్తున్న శ్లోక పాల్గుణ రెడ్డి

కాటారం , డిసెంబర్ 12, మేజర్ సూర్య న్యూస్: వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచే బహుముఖ ప్రజ్ఞాశీలులను చాలా అరుదుగా చూస్తుంటాం, సరిగ్గా ఇదే కోవలకు చెందుతుంది ఆ అమ్మాయి, చిన్న వయసులోనే ఆసక్తి ఉన్న రంగాన్ని జీవిత లక్ష్యంగా నిర్దేశించుకుంది. తనకి ఇష్టమైన క్రికెట్, కూచిపూడి, త్రో బాల్ ప్రతిభ కనబరుస్తూ చదువులలోనూ రాణిస్తుంది. ఆమె ప్రయత్నానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవడంతో ప్రపంచ వేదికలపై సత్తా చాటుతుంది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొమ్మన జైపాల్ రెడ్డి , తల్లి రాజేశ్వరి కావ్యల కూతురు శ్లోక పాల్గుణ రెడ్డి అనే అమ్మాయి. బి సి సి ఐ అండర్ 19 మహిళ క్రికెట్ జట్టులో చోటు దక్కించుకుంది. ఈనెల 13 నుంచి ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో జరగనున్న మహిళల వన్డే క్రికెట్ టోర్నమెంట్ లో హెచ్ సి ఏ తెలంగాణ జట్టు తరపున ఆడనుంది. గతంలో ఆమె లక్నోలో జరిగిన జాతీయస్థాయి అండర్ 14





మహిళల క్రికెట్ ఫైనల్ లో ఉమ్మడి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. క్రికెట్ లోనే కాకుండా దుబాయిలో నిర్వహించిన కూచిపూడి ప్రదర్శనకు నాట్య మయూరి ఇంటర్నేషనల్ అవార్డు పొందింది. తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ డా తమిళసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకుంది. అబాకస్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గణన సామర్థ్యాన్ని రుజువు చేసి కళా రంగంలోనూ ప్రత్యేక స్థానం పొందింది. 2024లో మిస్ హైదరాబాద్ బిరుదు లభించింది. తన కుమార్తె సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తయారు కావాలన్నదే ప్రధాన ఉద్దేశం అని జైపాల్ రెడ్డి రాజేశ్వరి కావ్యాల దంపతులు అన్నారు. పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాలలో వారిని ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయాన్ని చెబుతున్నారు. ఈ సందర్భంగా శ్లోక పాల్గుణ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో అన్ని రంగాలలో రాణిస్తున్నట్లు తెలిపారు. అండర్ 19 మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం పట్ల గంగారం గ్రామ వాసులు అభినందనలు తెలిపారు.



## ఓటు విలువపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

### అన్నలారా.. అక్కలారా.. ఓటును అమ్ముకోవద్దు

ములుగు, డిసెంబర్12, మేజర్ న్యూస్ సూర్య : ప్రజాస్వామ్య బలప రచడం లో ప్రతి ఓటు కీలకమనే సందేశాన్ని సమాజానికి చేరవే యాలనే లక్ష్యంతో ములుగు జిల్లా కేంద్రంలో బ్రిలియంట్ గ్రామర్, వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అన్నలారా అక్కలారా ఓటు ప్రాధాన్యత తెలుసుకోం డి అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రధాన వీధుల్లో ర్యాలీగా సాగి ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కలిగించారు. విద్యార్థులు పట్టుకున్న ప్లకార్డుల్లో ఓటు హక్కు విలువ, బాధ్యతాయుత ఓటింగ్ అవసరం, ఎన్నికల్లో డబ్బు–ప్రలోభాలకు లొంగరాదు, నైతిక ఓటింగ్తో మంచిసమాజం నిర్మిద్దాం వంటి సందేశాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. చిన్నప్పటి నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందితే భవిష్యత్తు భారత నిర్మాణం మరింత శక్తివం తమవుతుందని స్కూల్ యాజమాన్యం సంతోష్ తెలిపారు. యువ తరమే రేపటి నాయకత్వం కాబట్టి, వారు సమాజంలో చైతన్యం తీసుకురావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ముందుగా తమ కుటుంబాల్లోనే అవగాహన కల్పిస్తూ, ఇంట్లో పెద్దలందరూ తప్పనిసరిగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సమా జం లో మంచి మార్పు ఓటు పెట్టే క్షణం నుంచే ప్రారంభమవు తుందని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు చిర్రా నరేష్ గౌడ్, ముద్దం సంతోష్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. హరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఓటు విలువ ర్యాలీ పట్ల స్థానికులు విద్యార్థులను అభినందించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి

## ఎంపీడీఓ ఏ రవీంద్రనాథ్

మహాదేవపూర్. డిసెంబర్ 12,మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికల ప్రవర్తన నియమావళి కి లోబడి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలమేరకు విధులు నిర్వహించాలని మహాదేవపూర్ ఎంపీడీఓ ఏ రవీంద్రనాథ్ అన్నారు. సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు ఒక్క రోజు శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 162పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల ముఖ్య పాత్ర పోశించాలని పోలింగ్ రోజున ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల పట్ల నిర్లక్ష్యం చూపరాదని విధులల్లో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులకు నియమించిన ఉద్యోగులు ఏలాంటి పార్టీ లకు, అభ్యర్థులకు అనుకూలంగా ఉండరాదని ఎన్నికల నియమావలికి లోబడి విధులు జాగ్రత్తగా పాటించాలని సూచించారు. ప్రతి పోలింగ్ అధికారి పోలింగ్ మెటీరియల్ బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితా కాపీలు ప్రిసైడింగ్ అధికారి






డైరీ పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించేవారు అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని తెలిపారు. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు ఇవ్వాలని చివరి వ్యక్తి ఓటు వేసిన తర్వాత ప్రిసైడింగ్ అధికారి క్యూ లైన్ వద్దకు వెళ్లి ఎవరూ లేరని నిర్ధారించుకొన్న తరువాతే పోలింగ్ స్టేషన్ తలుపులు మూసి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను సీలు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ తో పాటు ప్రభుత్వం గుర్తించిన ఏదేని ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా చూపమని కోరాలని అదేవిధంగా ఫోటో గుర్తింపు కార్డు కలిగి ఉన్న వారికి మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి ఓటు వేయడానికి అనుమతించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో జరిగిన ప్రతి సంఘటను ప్రిసైడింగ్ అధికారి డైరీలో రాయాలని తెలిపారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమంకు ప్రభాకర్ రెడ్డి మధుకర్ ఉపాధ్యాయులు టిఓటిలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తాసిల్దార్ రామారావు. మండల విద్యాధికారి ప్రకాష్. ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



హనుమకొండ టౌన్, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ,కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య,కార్య నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు,కన్వీనర్ పొన్నెకంటి శ్రీనివాసాచారి, కోఆర్డినేటర్ డాక్టర్ వేముల తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం,నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ ఐకాన్ పురస్కారం, స్పోర్ట్స్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,యూత్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,ఉమెన్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,భారత స్ఫూర్తికిరిటీ పురస్కారం, నటరాజ పురస్కారం, మహానంది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక,తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈవెంట్ ఆర్గనైజర్స్, ఈవెంట్ మేనేజర్స్,డాన్స్ మాస్టర్లు, యాంకర్లు, సాహిత్యం,రచన,కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరత నాట్యం, కూచిపూడి,కోలాటం, చిత్రలేఖనం, శిల్పి, నాటకం,జానపదం, మిమిక్రీ, అవ ధానం, విద్య, వైద్యం ,ఇంద్ర జాలం, ముఖాభినయం,హరికథ,ఒగ్గు కథ, బుర్రకథ, రంగ స్థలం కళాకారులు, వాస్తు, జ్యోతిష్యం, భక్తి, పురోహితం, యోగా, క్రీడా, సామాజిక సేవా,షార్ట్ ఫిలిం,పర్యావరణ పరిరక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ,డోలక్, హార్మోనియం,భజన కళారంగం, వ్యవసాయం, కరాటే,మ్యాజిక్,టీవీ నాటక కళాకారులు, వాయిద్య కళాకారులు,యువజన మహిళా సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థులు,గ్రామీణ అభివృద్ధి తదితర రంగాలలో పనిచేస్తున్న ప్రతిభావంతులైన వారు పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 31 వరకు పంపాలన్నారు. పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జనవరి 25న వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9100174351, 9494400158 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయండి

- గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోండి
- గెలుపు ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి దూలం మమత సతీష్ గౌడ్
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



కొడకండ్ల,డిసెంబర్12, మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్రంలోని మూడో విడత సాధారణ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలందరూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేసి ,గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. కొడకండ్ల కేంద్రంలో స్థానిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొడకండ్ల, జి బి తండా పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో ఎంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వం లో గ్రామాలు అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఇంతకుముందు బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదు అని తెలియజేశారు అలాగే సన్న బియ్యం పథకం, విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్, వడ్డీలేని రుణాలు మొదలగు అంశాలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు అందరు పాల్గొన్నారు.





# పంచాయతీ ఎన్నికల్లో ఏరులై పారిన మద్యం, డబ్బు పంపిణీ

- ప్రజలలో చైతన్యం రాకుంటే ప్రజాస్వామ్యం మనుగడకే ప్రమాదం
- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రములో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో మద్యం ఏరులై పారుతున్నదని విచ్చలవిడిగా డబ్బు పంపిణీ జరుగుతున్నదని అనేక ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఫలితంగా ప్రజాస్వామ్యం పరిహసించబడుతున్నదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏ ఎన్నికలైనా ప్రజాస్వామ్యతంగా జరగాలి కానీ జనరల్ ఎన్నికలైనా ,పంచాయతీ ఎన్నికలైనా డబ్బు మయంగా మారాయని నోటుతో ఓటు కొనుక్కోవడం, మద్యం, మటన్, చికెన్ ,చీరలు సారెలు పంపిణీ చేయడం ఓటును అంగడి సరుకుగా మార్చడం అత్యంత బాధాకరమన్నారు. ప్రజలను దోచుకుని అక్రమంగా డబ్బు కూడబెట్టిన వారు డబ్బు సంచులతో ఎన్నికలలో పోటీ చేస్తున్నారన్నారు. ఫలితంగా ఓటును అమ్మేవారు కొనేవారుగాఎన్నికల వ్యవస్థ తయారైందన్నారు. డబ్బులు కుమ్మరించి గెలవడం తర్వాత అక్రమంగా సంపాదించడం రాజకీయాలను వ్యాపారంగా మార్చారన్నారు. వీటన్నింటినీ అరికట్టడంలో ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమైనారన్నారు. ఫలితంగా ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారి సామాన్యులు నిజాయితీపరులు ఎన్నికలలో పోటీ చేయలేని దౌర్భాగ్య పరిస్థితినెలకొన్నదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదం వాటిలిందన్నారు. ఓటును అమ్ముకోకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చైతన్యంతో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రజాస్వామ్య వాదులు ,స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని వెంకట్రాములు పిలుపు నిచ్చారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

- డాక్టర్ ప్రమీల







దంతాలపల్లి,డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను పున్నేటి బాలాజిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతుబట్టు నాయక్, దంతాల పల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పొన్నోటి బాలాజీ,మాజీ ఎంపీటీసీ యాకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ పార్టీ నాయకులు ఏల్లు శ్రీనివాస్ రెడ్డి,బొల్లు వీరన్న ,గిర్వాణి,వాసు, పోన్నెటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

## - జిల్లా ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి డిసిఓ వెంకటేశ్వర్లు



దంతాలపల్లి, డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సర్పంచ్,వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, లతో కలసి తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని, ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, వాటికి సంబంధించిన రసీదు కూడా జత చేయాలని, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ సూచించారు.ఎన్నికలకు సంబంధించిన ఖర్చు రూ.5 వేల లోపైతే నేరుగా నగదు ఇవ్వొచ్చని, అంతకు మించితే చెక్కు లేదా ఆర్టీజీఎస్ ద్వారా చెల్లించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన 45 రోజుల్లోగా మొత్తం లెక్కలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలకు మించి అధికంగా ఖర్చు చేసినా, తప్పుడు లెక్కలు చూపినా తగిన ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.ఒక పంచాయితీలో అనుమతి తీసుకున్న వాహనంపై మరో పంచాయతీలో తిరిగితే దాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం సూచనల ప్రకారం తనిఖీల నిమిత్తం తెలిపిన తేదీల్లో అభ్యర్థులు విధిగా హాజరు కావాలని తెలిపారు.ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతులు తీసుకుని తీసుకోవాలని ప్రకటనల కు సంబంధించిన వ్యయాలను నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ, బి. వేణు మాధవ్,తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, వినోద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వడిచెర్ల సర్పంచ్‌గా చెరుకు కార్తీక్ ఘన విజయం



లింగాలఘణపురం డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం వడిచెర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెరుకు కార్తీక్ ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి కాంగ్రెస్ పై 330 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా చెరుకు కార్తీక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొ రకు కృషి చేస్తానని, తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాబోయే కొడకండ్ల సర్పంచ్‌కి మా వంతు చిన్న ప్రచారం చేసిన చిందు యక్షగాన గడ్డం సోమరాజు బృందం





కొడకండ్ల,డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) మూడవ దశలో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో భాగంగా కొడకండ్ల మండలంలోని సర్పంచ్ అభ్యర్థి దూలం మమత సతీష్ గౌడ్ బారి మెజార్టీతో గెలిపించాలని మా వంతుగా శుక్రవారం అతని కోసం ప్రచారం చేయడం జరిగింది. కావున వారిని అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా మా గడ్డం సోమరాజు చిందు యక్షగాన బృందం పాల్గొన్నారు.

# రెబల్ సర్పంచ్‌లు సాయిరెడ్డి మల్లారెడ్డి, బర్ల గణేష్ తిరిగి కాంగ్రెస్ గూటికి

## - చిటూర్ , రామచంద్రా గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రెబల్‌గా గెలిచిన సాయిరెడ్డి మల్లారెడ్డి ,బర్ల గణేష్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిక

లింగాలఘణపురం డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో లింఘలఘణపురం మండలంలోని రామచంద్రా గూడెం, చీటూర్,గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రెబల్ అభ్యర్థిగా విజయం సాధించిన సాయిరెడ్డి మల్లారెడ్డి చిటూర్ బర్ల గణేష్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో పనిచేయడనికి నిర్ణయించుకుని మా గ్రామ అభివృద్ధి కోసం శు క్రవారము అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాజీ జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వం పట్ల విశ్వాసం ప్రకటిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం తిరిగి మాతృ పార్టీలో పనిచేయడానికి సుముఖత వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాయిరెడ్డీ మల్లారెడ్డీ, బర్ల గణేష్ మాట్లాడుతూ, "పార్టీలో కొంత భేదాభిప్రాయం కారణంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాల్సి వచ్చింది. కానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రజలకు చేస్తున్న సేవ, అభివృద్ధి పట్ల నాకున్న నిబద్ధత కారణంగా తిరిగి పార్టీలో చేరాను. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశయాల మేరకు రామచంద్రా గూడెం, చీటూర్ అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ మాట్లాడుతూ సాయి రెడ్డీ మల్లా రెడ్డి, బర్ల గణేష్ తిరిగి పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ కుటుంబం ఎప్పుడూ పెద్దదే. వారి గెలుపును కాంగ్రెస్ గెలుపుగానే భావిస్తున్నాం. గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని పార్టీ అందిస్తుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, గ్రామ నాయకులు తదితరుల పాల్గొన్నారు



# లింగాలఘణపురం మండల కేంద్రం సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం

## - ఎడ్ల లావణ్య రాజు 788 మెజారిటీ ఓట్లతో ఘన విజయం



లింగాలఘణపురం డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎడ్ల లావణ్య రాజు ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి కాంగ్రెస్ పై 788 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఎడ్ల లావణ్య రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థుల ఖర్చులపై అవగాహన సదస్సు



చెన్నారావుపేట డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోనీ రైతు వేదిక వద్ద రెండవ సాధారణ ఎన్నికలు గ్రామపంచాయతీ 2025 ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సు ఎంపీడీవో శివానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే సభలకు ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎన్నికల ఖర్చుల మండల వ్యయ పరిశీలకులు వెంకట్. సర్పంచులు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు సూచించారు. ఈ సదస్సులో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (ఏఇ ఓ) ఆర్. వెంకట్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఎన్నికల నియమావళి, మరియు ఎన్నికల సంబంధిత ఇతర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. 5000 జనాభా కలిగిన గ్రామాలు సర్పంచ్ అభ్యర్థులు 1,50,000 వార్డు సభ్యులు 30000, 5000 జనాభా దాటిన గ్రామ పంచాయతీలు సర్పంచ్ అభ్యర్థులు రెండు లక్షల 50 వేలు వార్డు సభ్యులు 50 వేలు ఖర్చు చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల సందర్భంగా తీసిన సేవింగ్ ఖాతా నుండి డబ్బులు డ్రా చేసి ఖర్చులను వివరించాలన్నారు. ఎన్నికల అధికారులు పోలీస్ శాఖ అనుమతులు తీసుకున్నా అనంతరం సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. పోటీలు పడుతూ ర్యాలీలు నిర్వహించరాదని సూచించారు ర్యాలీలను అడ్డుకోవద్దన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లను సృష్టిస్తే అభ్యర్థులు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సిబ్బందికి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎస్ వి శివానంద్, సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రెడ్డి మోడల్ కూడా కండక్ట్ మరియు ఇతర ఎన్నికల నియమాలు గురించి సూచించారు.



## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

### – మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి

తరిగొప్పుల డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని వారి సూచించారు కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు డప్పు చప్పుళ్ళు మేన తాళాలు కళాకారుల ఆటపాటలతో మాజీ ఎమ్మెల్యేను సాదరంగా స్టేజి పైకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వంలో కుటుంబ పాలనే తప్ప అభివృద్ధి జరగలేదని వారి కుటుంబ స్వలాభం కోసమే రాష్ట్రాన్ని దోచుకున్నారని వారు దుయ్యబట్టారు తరిగొప్పుల మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే తప్ప ఏ ఒక్క ఎమ్మెల్యే తరిగొప్పల మండలాన్ని అభివృద్ధి చేయలేని కాంగ్రెస్ పార్టీ అధికారులకు రాగానే రైతులకు రుణమాఫీ రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇందిర ఇండ్లు మహిళలకు పావలా వడ్డీ రుణాలు వ్యక్తిగత రుణాలు ఇలా చాలా రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా సంక్షేమ పథకాలను అందిస్తుందని,అధిష్టానం సూచించిన సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించి మిగతా పార్టీలకు డిపాజిట్లు కూడా దక్కవని వారు తెలిపారు ఇప్పటికీ మొదటి విడత చాలా ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ జై కేతనం ఎగురవేసిందని రెండో విడత మరియు మూడో విడత ప్రతిపక్ష పార్టీ అయిన తెరాసతో పాటు మిగతా పార్టీల కూడా డిపాజిట్లు కూడా దక్కవని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్న ఊరు రుణం తీర్చుకునే అవకాశం ఇచ్చిన గ్రామస్తులకు కృతజ్ఞతలు

### - ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### - కుందారం నూతన కాంగ్రెస్ సర్పంచ్ కుక్కట్ల రాజు



లింఘలఘణపురం డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా లింగాలఘణపురం మండలంలోని కుందారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుక్కట్ల రాజు గ్రామస్తుల సహకారంతో సర్పంచ్‌గా గెలుపొందారు. శుక్రవారం గ్రామస్తులను ఉద్దేశించి నూతన సర్పంచ్ మాట్లాడుతూ కన్న ఊరు రుణం తీర్చుకునే అవకాశం ఇచ్చిన కుందారం గ్రామస్తుల సహకారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని,మీ కుటుంబ సభ్యుడిగా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పనిచేస్తానని అన్నారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### – ఎస్సై చిర్ర రమేష్ బాబు

### – పదిక్వింటాల్ల నల్లబెల్లం, 50 కిలోల పటిక 10 లీటర్ల నాటు సారా స్వాధీనం



నెల్లికుదురు డిసెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ నిషేధితవ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవనిఎస్సైచిర్ర రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోపెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీ నిర్వహించగాబీదర్ నుండి మహబూబాబాద్ వెళ్తున్నబొలెరో పికప్ వాహనాన్ని తనిఖీ చేయగాపది క్వింటాలనల్ల బెల్లం,50 కిలోల పట్టికమ 10లీటర్ల నాటుసారా స్వాధీన పరుచుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూబొలెరో వాహన డ్రైవర్నిపట్టుకొనివిచారించగాయాదాద్రి భువనగిరి జిల్లా వెల్వర్తి గ్రామానికి చెందినఎట్టబోయిన మహేష్ 25ని తొర్రూరు టీక్యతండాకు చెందిన జాటోతు నవీన్, సురేష్ లుపనులు తీసుకొని రమ్మన్నారని అలా వస్తున్న క్రమంలో పట్టుపడ్డారని తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురువ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## తెరాస అభ్యర్థిని గెలిపించాలి

### – ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



తరిగొప్పుల డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు వాగ్దానాలు నిలబెట్టని పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు తరిగొప్పుల మండలంలో తెరాస అభ్యర్థి ఏదునూరి శివమణి నర్సింలను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు సూచించారు తరిగొప్పుల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని తెరాస హాయంలో చేసిన అభివృద్ధి తప్ప ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వాగ్దానాలు నెరవేర్చలేదాని వారు తెలిపారు నేను ప్రతినిత్యం మీ వెన్నంటే ఉండి మీకు కష్టసుఖాలు చూస్తున్న వాడినని తెరాస అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారి సూచించారు ఈ కార్యక్రమంలో తెరాస సర్పంచ్ అభ్యర్థులు వాటి సభ్యులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తోటి దివ్యాంగుడి మృతికి నివాళులర్పించిన సాటి దివ్యాంగ మిత్రులు



కొడకండ్ల, డిసెంబర్ 12మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలం లోని కడుగుట్ట తండా గ్రామంలో నివసిస్తున్న దివ్యాంగా సోదరుడు ఐ నటువంటి మలోతు శంకర్ అనే యువకుడు గురువారం రోజున మృతి చెందాడు. ఇతని మృతి పై తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎంతో మందికి ప్రియమైన వాడి గా మాట్లాడుతూ అందరిలో ఒకడిగా ఉంటూ శుక్రవారం అతను మన మధ్యలో లేడు అనే నిజాన్ని తండావాసులు జీర్ణించు కోలేక పోతున్నారూ, కాబట్టి అతని మృతి తండాలో విషాద ఛాయలు అలు ముకున్నాయని దివ్యంగా సోదరులు బాధపడుతూ కడసారి నివాళులర్పించి వెళుతున్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పలువురు నేతలు



పాలకుర్తి డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం నారబోయిన గూడెం గ్రామంలో ప్రచారంలో భాగంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాకుబ్ రెడ్డి,మార్గం సారంగపాణి కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా స్వతంత్ర అభ్యర్థి భరత్ బాబు ఇంటింటి ప్రచారం



దంతాలపల్లి,డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి కందిమల్ల భరత్ బాబు శుక్రవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మా తండ్రి అశోక్ బాబు ఎన్నో సేవలు చేశారని, ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాల కొరకు గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేయడానికి సర్పంచ్ బరిలో నిలిచానని, ఆశీర్వదించండి అని గ్రామస్తులను కోరారు.స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఉన్నానని అదేవిధంగా ప్రతి వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థులుగా వార్డు మెంబర్లు కూడా పోటీ చేస్తున్నారని,వారి గుర్తులతో పాటు తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్త నాగార్జున,నట్టి వెంకటేశ్వర్లు, పోలేపల్లి రమణ శర్మ,ఉపేందర్,పవన్,లింగమూర్తి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే రేవూరి తోనే పరకాల అభివృద్ధి**

**- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

ఆత్మకూరు డిసెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ పంచాయితీలు ఆదర్శంగా అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ సర్పంచులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో విలేకరుల సమావేశంలో యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటేనే రాష్ట్ర నిధులు,ఎమ్మెల్యే కోట నిధులు పుష్కలంగా వస్తాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లి ఓట్లను అడగాలని పిలుపునిచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తోనే నియోజకవర్గంలోని గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి జరుగుతాయని అన్నారు.అలాగే చదువుకున్న యువతి యువకులకు ఉపాధి శిక్షణతో పాటు ఉద్యోగాలు కల్పించే విధంగా భరోసానిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని కొనియాడారు.టిఆర్ఎస్ గత పది సంవత్సరాల్లో జరిగిన దోపిడీని దౌర్జన్యాలను ప్రజలకు తెలియజేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేస్తే బూడిదలో పోసిన పన్నీరుల మిగిలిపోతాయి అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు, యువకులు, మేధావులు,ఉద్యోగులు ఒకసారి ఆలోచించి అధికార పార్టీ కాంగ్రెస్ సర్పంచిని గెలిపించుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాలు కళకళలాడుతాయన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా భూక్య శోభన్‌బాబు నియామకం హర్షనీయం





ఇనుగుర్తి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా భూక్య శోభన్ బాబు నియామకం అవ్వడం హర్షనీయమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ గౌడ్ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి అన్నారు.ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా ఆయన శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు భూక్య శోభన్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మరియు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసి సమాజ సమస్యలను దేశవ్యాప్తంగా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు భూక్య శోభన్ బాబుకు ఉన్న అనుభవం,సామాజిక నిబద్ధత,యువతతో ఉన్న అనుసంధానం ఎంతో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆదివాసి సమాజ అభ్యున్నతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని,ఈ నియామకం ద్వారా ఆదివాసి యువతకు,నాయకత్వానికి కొత్త ఉత్సాహం కలుగుతుందని, ఆదివాసి యువతను సంఘటితం చేయడంలో, వారి హక్కులు, అభివృద్ధి, నాయకత్వ నిర్మాణంలో భూక్య శోభన్ బాబు పాత్ర కీలకమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా ఆదివాసి సమాజానికి కాంగ్రెస్ పార్టీ మరింత బలమైన స్వరం అందించబోతోందని తెలిపారు.

## ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమ్మినేని రాములమ్మ**





దంతాలపల్లి,,డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): గత కొన్ని సంవత్సరాలుగా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పాటు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా నా కొడుకు పని చేస్తున్నాడు.గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే తమ ప్రధాన లక్ష్యంతో ప్రజల సమస్యలను తీర్చేటందుకు రిజర్వేషన్ లో భాగంగా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు దాట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమ్మినేని రాములమ్మ అన్నారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాను.గ్రామాన్ని అభివృద్ధి చేయాలని,వివిధ రకాల అభివృద్ధి పనులు చేస్తూ,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడానికి బరిలో ఉన్నామని, ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తన కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# జనం మెచ్చిన కొత్త సర్పంచులు వీరే

## - హోరాహోరీగా సాగిన స్థానిక పోరు
## - 13 సర్పంచ్ స్థానాలకు 8 స్థానాలు కాంగ్రెస్,4 స్థానాలు బీఆర్ఎస్,1 స్థానం స్వతంత్రం







ఇనుగుర్తి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురువారంతో ముగిసింది.ప్రజలు గ్రామాల వారిగా తమ తీర్పులను వెలువరించారు. ఇనుగుర్తి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తమ్మడపల్లి కుమార్,చిన్యా తండా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జాటోత్ హరిచంద్,లాలు తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భూక్య లక్ష్మీ,లక్ష్మీపురం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ముదిరెడ్డి కళావతి,పెద్ద తండా కాంగ్రెస్ సర్పంచ్ రెబల్(స్వతంత్ర) అభ్యర్థి బానోత్ రేణుక, అయ్యగారిపల్లి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మలిశెట్టి శోభన్,మీట్య తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భూక్య చిన్ని,తార సింగ్ తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనవత్ భద్రు, కోమటిపల్లి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మద్దెల బిక్షపతి, చిన్ననాగారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చెడుపాక సుజాత లు ఘనమైన విజయాన్ని సాధించి గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరందరూ గెలుపొందినట్లు గురు వారం మండల ఎన్నికల అధికారి నియామక పత్రాలను అందించారు. వీరితో పాటు పాత తండాలో ఇస్లావత్ నరేష్,రాము తండాలో భూక్య మీటు సర్పంచ్ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మండలంలో మొత్తం 13 సర్పంచ్ స్థానాలకు 8 స్థానాలు కాంగ్రెస్ హస్త గతం చేసుకోగా 4 స్థానాలు బీఆర్ఎస్ దక్కించుకుంది. ఒక స్థానాన్ని మాత్రం కాంగ్రెస్ రెబల్ (స్వతంత్ర) అభ్యర్థి సొంతం చేసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయండి

# గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోండి

## - గెలుపు ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి పరికి రమేష్ బాబు
## - గూడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 12, 'మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రంలోని రెండో విడత సాధారణ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలందరూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేసి ,గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని గుడెప్పాఢ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు.ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆత్మకూర్, గూడెప్పాడ్ పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో ఎంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వం లో గ్రామాలు అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం ఏర్పాటు

## - వైద్యాధికారి డాక్టర్ కవిత





దంతాలపల్లి, డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలోని ఎంజెపి పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్య శిబిరంలో 53 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి,మైనర్ హెల్మెంట్స్ (కోల్డ్, కాఫ్, హెడేక్) లక్షణాలు కలిగిన పిల్లలకి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జన్ను జీవరావు,హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ,బీమా నాయక్,అన్వేష్, సిస్టర్స్ కళావతి,ప్రసన్నకుమారి,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,భరత్ సునీత ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని చంపిన కొడుకు



గూడూరు డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): మద్యం మత్తులో తల్లితో గొడవ పడుతున్న తండ్రిని కొడుకు రోకలిబండతో కొట్టి చంపిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం,దామరవంచ శివారు హట్య తండాలో చోటు చేసుకుంది. గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హట్యా తండాకు చెందిన ధరావత్ నందిరాం కుటుంబంతో కలసి హైదరాబాద్లో జీవనం సాగిస్తున్నారు. ఓట్ల కోసం కుటుంబం సొంత గ్రామానికి వచ్చారు. అయితే నాందిరామ్ మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ చేస్తుండగా నాందిరామ్ తల్లి గొడవ వద్దు పడుకోమని చెప్పినందుకు తల్లి పైన అతని కుమారుడు పై రోకలితో కొట్టడానికి రాగా కుమారుడు కృష్ణ అడ్డుపడి వచ్చి అదే రోకలితో తిరిగి తన తండ్రి ఛాతిపై కొట్టడం వల్ల స్పృహ తప్పి పడిపోగా వెంటనే గమనించి ఆసుపత్రికి తరలించే క్రమంలో నాందిరామ్ మృతి చెందాడని మృతుడి కొడుకు తర్వాత కృష్ణ పై కేసు నమోదు చేశామని ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

# అతిచిన్న వయసులోనే వరించిన సర్పంచ్ పదవి



నెల్లికుదురు డిసెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య) స్థానిక ఎన్నికలలోమండలంలోని నల్లగుట్ట తండాగ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో నిలబడి గెలిచిన గుగులోతు హేమలత 22 సంవత్సరాలకే సర్పంచ్ పదవినిపొంది అందరికీ ఆదర్శంగా నిలిచింది.శుక్రవారం నల్లగుట్ట తండాలోనూతన సర్పంచ్ హేమలత ఉపసర్పంచ్ గూగులోతు లక్ష్మణ్నిఎన్నుకున్నారు. ప్రచారంలో గ్రామస్తులకు ఇచ్చిన వాగ్దానాలను గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని, అన్నారు. తనకుఓట్లు వేసి గెలిపించిన గ్రామస్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# కేసిఆర్ చేసిన అభివృద్ధే బిఆర్ఎస్ సర్పంచ్‌ల గెలుపు

- రెండేళ్ల కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి శూన్యం
- గెలిచిన బీఆర్ఎస్ సర్పంచులకు ఆత్మీయ సన్మానం
- మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



మహబూబాబాద్ డిసెంబర్ 12మేజర్ న్యూస్ (సూర్య): 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధే బిఆర్ఎస్ సర్పంచుల గెలుపుకు కారణమని మాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ క్యాంప్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన బిఆర్ ఎస్ సర్పంచ్ లకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి సాధించిన తెలంగాణలో గత పది సంవత్సరాల బిఆర్ ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారని అన్నారు. వృదు ్ధలకు, వితంతువులకు, వికలాంగులకు ఆసరా పింఛన్, రైతులకు రైతు బీమా, రైతు రుణమాఫీ, మిషన్ భగీరథం , బెడ్ రూమ్ ఇండ్లు , రైతులకు యూరియాను సకాలంలో అందించా రని అన్నారు. మానుకోటకు రైల్వే కోచ్ నిర్మాణం కోసం రూ,900 కోట్లు మంజూరు చేస్తే రైల్వే కోచింగ్ ఇక్కడి నుంచి వరంగల్ తరలించేందుకు కుట్రలు జరుగుతుంటే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ ,మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ఎన్నికలలో అధికారులు పోలీసుల సహకారంతో కొన్ని గ్రామాలలో కరెంటు బంద్ చేయించి కాంగ్రెస్ వారు గెలుపుకు కారణ మయ్యారన్నారు. అధికారులు పోలీసులు ధర్మం, న్యాయం వైపు ఉండాలని కోరారు. బిఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడకుండా రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలలో విజయం సాధించి బిఆర్ఎస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాయిని రంజిత్, యాళ్ళ మురళిధర్ రెడ్డి ,లూనావత్ అశోక్, ఎండి ఫరీద్, మహబూబ్ పాషా, ఆవులు వెంకన్న, నూతనంగా గెలుపొందిన వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ మండలాలు పార్టీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

## గూడెప్పాడు గ్రామ సర్పంచ్‌గా

# నన్ను గెలిపించండి

- నేను చేసిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తా
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- గుడేప్పాడు సర్పంచ్ అభ్యర్థి విద్యావంతులు మైదం రవీందర్



ఆత్మకూరు డిసెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య) : శుక్రవారం ఆత్మకూరు విలేకరులతో మాట్లాడుతూ గూడెప్పాడు సర్పంచ్ గా పోటీ చేస్తూ ఈ ప్రమాణాలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యాభ్యాసం: ఎమ్మెస్సీ.బిఎడ్ గుడెప్పాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బ్యాటు గుర్తు కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరు. నీరు మరియు పారిశుద్ధ్యం చేసిన తాగునీరు: గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన, శుద్ధి చేసిన తాగునీటి సరఫరా ( ఆర్ ఓ ప్లాంట్ల ఏర్పాటు/నిర్వహణ). మెరుగైన పారిశుద్ధ్యం: మురుగునీటి పారుదల వ్యవస్థ (డ్రైనేజీ) నిర్మాణం మరియు పాతవాటి మరమ్మత్తు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణ. 2.మౌలిక సదుపాయాలు. నిర్మాణం: గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు మరియు పొలాలకు వెళ్లే రోడ్ల మరమ్మత్తు, అవసరమైతే కొత్త రోడ్ల నిర్మాణం. వీధి దీపాలు:గ్రామంలోని అన్ని వీధుల్లో ఎల్ ఈ డి వీధి దీపాలు ఏర్పాటు చేయడం, వాటి నిర్వహణను పర్యవేక్షించడం. 3.విద్య మరియు ఆరోగ్యం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి:ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు (టాయిలెట్‌లు, బెంచీలు, తాగునీరు) మెరుగుపరచడం. ఆరోగ్య సేవలు: 20 పడకల హాస్పటల్ నిర్మాణం చేయడం. పిల్లల డాక్టర్, జనరల్ ఫిజీషియన్, ప్రెగ్నెన్సీ ఉమెన్లకు గైనకాలజిస్ట్ డాక్టర్ల ఏర్పాటు చేయడం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను మెరుగుపరచడం, ఎప్పటికప్పుడు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం. 4.వ్యవసాయం మరియు ఉపాధి రైతులకు సాయం:ప్రభుత్వ పథకాలు (రైతుబంధు, పంట రుణాల వంటివి) రైతులకు సకాలంలో అందేలా చూడటం. ఉపాధి అవకాశాలు: యువతకు ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయించి, చిన్న పరిశ్రమలను లేదా యూనిట్లను ఏర్పాటు చేయడానికి ప్రోత్సహించడం. ప్రభుత్వ పథకాలు మరియు పారదర్శకత :పథకాల అమలు ఇల్లు లేనివారికి గృహ నిర్మాణ పథకాలు, వృద్ధాప్య/వితంతు పింఛన్లు వంటి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా కృషి చేయడం. గ్రామ సభలు ప్రతి మూడు నెలలకోసారి తప్పకుండా గ్రామ సభలు నిర్వహించి, గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను, జరుగుతున్న పనులను ప్రజలకు వివరించడం. చదువుకున్న వారికి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తా. గ్రామ పంచాయతి సిబ్బందికి ప్రతి ఒక్కరికి పది లక్షల ఇన్సూరెన్స్ చెపిస్తా..లి లిఅవినీతి రహిత పాలన: అవినీతి లేకుండా, పారదర్శకతతో పాలన అందిస్తానాని, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా అని హామీ ఇస్తున్నను.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

- తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్





దంతాలపల్లి, డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య):ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా వినియోగించుకోవాలని తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వీలు కల్పించడంతో పాటు వారిలో మనోధైర్యాన్ని నింపడం కోసం శుక్రవారం కేంద్ర బలగాలతో దంతాలపల్లి పోలీసులతో కలిసి దాట్ల, దంతాలపల్లి, పెద్దముప్పారం గ్రామాల్లో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు విధులు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఎన్నికలు ప్రజలతో ప్రశాంతగా జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందని,ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ గణేష్,ఎస్సై పిల్లల రాజు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న మసురం రాధ లక్ష్మీ

- ఇంటింటా ప్రచారం వీధులన్నీ సందడి





కొడకండ్ల, డిసెంబర్12మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామపంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచే కొడకండ్లమండల కేంద్రంలో రాజకీయ వేడి పెరుగుతూనే ఉంది. ఇప్పుడు పోలింగ్ రోజు దగ్గరపడుతుండటంతో సర్పంచ్ అభ్యర్థి మసురం రాధాలక్ష్మి ప్రచారాన్ని మరింత ఉధృతంచేశారు. ప్రతి ఓటర్ ను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ముమ్మరంగా నిమగ్నమయ్యారు. కొడకండ్ల గ్రామాల్లో అంతా ప్రచార సందడి ఉదయం తొందరగానే అభ్యర్థులు, వారి అనుచరులు గ్రామ వీధుల్లోకి రావడంతో పల్లెలు సందడిగా మారుతున్నాయి. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించటం, తమ అభ్యర్థిత్వానికి గల కారణాలు వివరించడం, పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తుచేయడం ఇలా ప్రతి ఇంట్లో ఎన్నికల జోష్ కనిపిస్తోంది. చాయ్ దుకాణాలు, రచ్చబండలు, ముఖ్య కూడళ్లు వద్ద ఉండే జనం లైన్లు ఎక్కడ చూసినా ప్రధాన చర్చ మసురం రాధాలక్ష్మి గెలుస్తారని పోటీ కఠినంగా మారడంతో అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను మారుస్తున్నారు. చిన్న సమావేశాలు, డోర్ టు డోర్ సందర్శనలు,చర్యలు గట్టిగా కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. పోలింగ్ రోజున ఎవరి వర్గం కార్యాచరణ ఎలా ఉంటుందన్న దానిపై అందరి చూపు నిలిచింది. గ్రామంలో ఉత్కంఠభరిత పోటీ నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంకా నాలుగు రోజులు మిగిలుండడంతో ప్రచారం మరింత దూకుడుతో సాగనుందని స్పష్టమైంది.